నేడు షాబాద్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

షాబాద్, అక్టోబర్ 6 : నేడు షాబాద్ మండలంలో రాష్ట్ర గనులు, భూగర్భవనరుల, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం గంటలకు హైతాబాద్ నుంచి హంకుగూడ వరకు రూ.కోటితో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు, మధ్యాహ్నం 12గంటలకు మాచన్‌పల్లి నుంచి పోలారం వరకు రూ.6కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, మల్లారెడ్డిగూడ గేట్ నుంచి పోలారం వరకు రూ.2.50కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. మంత్రితో పాటు రంగారెడ్డి జడ్పీ వైస్‌పర్సన్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తాం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తలకొండపల్లి, అక్టోబర్ 6 : పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు చెందిన 13వందల మందికి గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చెర్మన్ జడ్పీటీసీ వెంకటేశ్‌తో కలిసి ప్రొసీడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. మండల కేంద్రంలో గల 6,7 సర్వే నంబర్‌లో గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, ఆమనగల్లు మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్‌లు లలిత, చంద్రయ్య, కుమార్, రమేశ్, శ్రీశైలం, రఘుపతి, వరలక్ష్మి, లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, సోని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు దశరథ్‌నాయక్, వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలతో మహిళలకు ఆత్మగౌరవం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, అక్టోబర్ 6: ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు బీఆర్ఎస్ ప్రభుత్వం చీరలను అందజేస్తున్నదని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... జడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ తులసీరాంనాయక్‌తో కలిసి ఆయన మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా చేనేత కార్మికులతో నేయించిన చీరలను అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, వార్డు సభ్యులు పత్యానాయక్, రాజేశ్, జవహర్‌లాల్, రాందాసు, హర్యానాయక్, మాజీ ఎంపీటీసీ సక్రి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు ఆత్మగౌరవం

షాబాద్ : మండల పరిధిలోని నాందార్‌ఖాన్‌పేట్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోన్న నర్సింహారెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మండలంలోని కేశారం, పోలారం తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు చీరలు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు సంధ్యారాణి, బి.లింగం, మంగమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యప్రకాశ్, ఉప సర్పంచులు చంద్రశేఖరమ్మ, శ్రీనివాస్, నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజినికాంత్, నాయకులు ఇంద్రాసేనారెడ్డి, నగేశ్, దయాకర్‌చారి, శేఖర్, నరేశ్, మహిళలు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలోని మజీద్‌పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో చీరల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పోచంపల్లి సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సరిత, స్వాతి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రాజారాంచారి, గ్రామ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు మేడిపల్లి బాల్‌రాజ్‌గౌడ్, రమేశ్, ఆనంద్‌గౌడ్, వినయ్‌గౌడ్, రాణి, భార్గవి, కళ్యాణి పాల్గొన్నారు.

షాద్‌నగర్: బూర్గుల గ్రామంలో లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

మొయినాబాద్ : మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో సర్పంచ్ బండ్లగూడం సంధ్యశ్రీశైలం మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రంజిత్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, దర్గ రాజు, పాల్గొన్నారు.

చేవెళ్ల మండల పరిధిలో

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, అనుబంధ గ్రామం ఎర్రోని కొటాలలో శుక్రవారం బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించి మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డిగూడ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిత్తాపూర్‌లో

మంచాల : మంచాల మండలం చిత్తాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్‌తో కలిసి అధికారులు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల సమాక్య కమ్యూనిటీ కోఆర్డినేటర్ సంతోష, వీవోఏలు స్వప్న, శివరాణి, మహిళలు పాల్గొన్నారు.

నందిగామ మండలం మామిడిపల్లిలో..

నందిగామ : నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మహిళలకు సర్పంచ్ కవిత అందజేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, బాల్‌రెడ్డి, రాజు గౌడ్, సాయికుమార్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : చీరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్లు దేవిడి గీతారెడ్డి, తొండాపు రోహిణిరెడ్డి, రమావత్ పరశురాంనాయక్ అన్నారు. శుక్రవారం తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డితో కలిసి వారు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు హరికుమార్, శ్రీనివాస్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలోనే పండుగలకు ప్రాముఖ్యత

షాద్‌నగర్, అక్టోబర్ 6 : స్వరాష్ట్రంలో మన పండుగలు, పర్వదినాలకు సర్కార్ అధిక ప్రాముఖ్యత ఇస్తుందని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో పలువురి లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. పండుగ రోజు మహిళలందరూ సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో బతుకమ్మ చీరలను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that my clients are intending to purchase an agricultural land admeasuring Ac. 0.15 gts out of Ac. 2.04 gts situated at Survey No. 224/A and 224/AA of Khanapur Village, Gandipet Mandal, Rajendranagar division, Ranga Reddy District from Sri. Shaik Mahamood and Sri Shaik Ahmed sons of Late Naneen Saheb residents of Khanapur Village. If, anybody/ firm/ company/society has got any objection with regard to title and possession, the same shall be communicated in writing only, along with material to the following address within a period of 10 days from the date of publication. The objections sent after the stipulated time will not be entertained. If no objections are received, my clients shall proceed with the transaction.
Dated: 04-10-2023
Place: Hyderabad

Sd/- KOTHAPALLI SAI SRI HARSHA
Advocate
Plot No.23, Flat No.A2,1st Floor,
Maitri Bhavan,Banjara Hills, Road No.3
HYDERABAD – 500 004.
Cell: 9100523162

తుర్కయాంజాల్‌లో చందన బ్రదర్స్ ప్రారంభం

ప్రముఖ నటి అను ఇమాన్యుయల్ సందడి

తుర్కయాంజాల్, అక్టోబర్ 6 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో ప్రముఖ సినీనటి అను ఇమాన్యుయల్ సందడి చేశారు. తుర్కయాంజాల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రముఖ సినీనటి అను ఇమాన్యుయేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీతార అను ఇమాన్యుయల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో చందన బ్రదర్స్ ఎండీ అల్లక సత్యనారాయణ, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు కె.లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

షాపింగ్ మాల్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, చిత్రంలో సినీనటి అను ఇమాన్యుయేల్

జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో రాణించిన విద్యార్థులు

కడ్తాల్, అక్టోబర్ 6: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన మార్చ శివకుమార్ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభచాటాడు. ఈ నెల 5న గోవాలో భగత్ సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరుపున శివకుమార్, హైదరాబాద్‌కు చెందిన రోహిత్ పాల్గొని రాణించినట్లు కోచ్ నక్క శివ తెలిపారు. పోటీల్లో తెలంగాణ జట్టు రెండవ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు జాతీయ స్థాయిలో పోటీల్లో రాణించిన శివకుమార్‌కు సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ గోపాల్ శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

అంబపురం చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల

నందిగామ, అక్టోబర్ 6 : అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన చేప పిల్లలను నందిగామ మండల కేంద్రంలోని అంబపురం చెరువులో శుక్రవారం జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరుగునపడి పోయిన కులవృత్తులకు సీఎం కేసీఆర్ జీవం పోస్తున్నారని, ముఖ్యంగా మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత, మరమ్మతులు చేపట్టడం ద్వారా చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నందిగామ అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు ఈట మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రాంబాబు, నాయకులు నర్సింహ, శివ, మనోహర్, రాజేశ్, శ్రీకాంత్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో అదనపు ఫైర్‌స్టేషన్ ప్రారంభం

షాద్‌నగర్, అక్టోబర్ 6 : ప్రజల అవసరాల దృష్ట్యా షాద్‌నగర్ పట్టణంలో అదనంగా మరో ఫైర్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ తెలిపారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం ఆవరణలో అదనంగా మరో ఫైర్‌స్టేషన్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పరిశ్రమలు అధికంగా ఉండడంతో పాటు వాటిలో ప్రమాదాలు తలెత్తినప్పుడు నివారణ కోసం అదనంగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు. భారీ నివాసాల్లో ఫైర్ సేఫ్టీ అనుమతులు, తగిన నిర్మాణాలను చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్, కౌన్సిలర్ పావణి, నాయకులు యుగేందర్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

ఆమనగల్లు, అక్టోబర్ 6: రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను శుక్రవారం డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనారాయణగుప్తా, రమేశ్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, సుల్తాన్, బుచ్చిబాబు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వరంగ సంస్థ

రామచంద్రాపురం శాఖ
ప్లాట్ నెం. 2&23, జ్యోతినగర్, జ్యోతి థియేటర్ ప్రక్కన, రామచంద్రాపురం (మం), సంగారెడ్డి జిల్లా-502 032.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ బొల్లంపల్లి పార్థసారథి, తండ్రి: B.చంద్రశేఖర్, ఫ్లాట్ నెం. 209, కాంచన్‌జంగ్ అపార్ట్‌మెంట్స్, 2వ అంతస్తు, ఆదిత్య ఎన్‌క్లేవ్, అమీర్‌పేట, హైదరాబాద్-500 016. **2. శ్రీమతి బొల్లంపల్లి శశి కిరణ్, భర్త: బొల్లంపల్లి పార్థసారథి,** ఫ్లాట్ నెం. 209, కాంచన్‌జంగ్ అపార్ట్‌మెంట్స్, 2వ అంతస్తు, ఆదిత్య ఎన్‌క్లేవ్, అమీర్‌పేట, హైదరాబాద్-500 016.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 29-10-2022 నాటికి **రూ. 20,11,990.25** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఉర్లెళ్ల గ్రామం & గ్రామ పంచాయతీ, ''ఆస్తా హోమ్స్'' వద్దగల సర్వే నెం. 251లో 165 చ.గజాల మొత్తం స్థలం విస్తీర్ణం, 560 చ.అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా, ప్లాట్ నెం. 7పై సెమీ ఫినిష్డ్ నివాస ఇం.నెం. 7 యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఇంటి నెం. 8, దక్షిణం: ఇంటి నెం. 6, తూర్పు: ఇంటి నెం. 20, పడమర: 33'-00'' వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 12,35,000/- బయానా: రూ 1,23,500/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

వేలం తేది, సమయం: 27-10-2023న ఉ॥ 11.00 గం. నుండి సా॥ 4.00 గం. మధ్య
(5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com

బయానా దాఖలుకు ఆఖరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయం వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు **https//:"www.unionbankofindia.co.in, https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేసిన లింక్ రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** దర్శించండి. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించండి: డీలింగ్ ఆఫీసర్ శ్రీమతి నాడెళ్ల జ్యోతి, మేనేజర్ **(మొబైల్ నెం. 6281246837)** లేదా అధీకృత అధికారి శ్రీ బి. వెంకటేశ్వరరావు **(మొబైల్ నెం. 9666480739)**, రామచంద్రాపురం శాఖ, ప్లాట్ నం. 2&23, జ్యోతినగర్, జ్యోతి థియేటర్ ప్రక్కన, రామచంద్రాపురం (మం), సంగారెడ్డి జిల్లా-502 032.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 06-10-2023, ప్రదేశం: హైదరాబాద్ **అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**